నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

ఆదివారం 26 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 26, 2023 | ADILABAD | పేజీలు PAGES : 8




ఖానాపూర్‌లో సీఎం కేసీఆర్ బహిరంగ సభ స్థలంలో ఏర్పాటు చేసిన టెంట్లు, కుర్చీలు




# ఖానాపూర్‌కు ప్రగతి ప్రదాత

- నేడు సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ
- సిద్ధమైన హెలీప్యాడ్.. ఏర్పాట్లు పూర్తి
- పర్యవేక్షించిన అభ్యర్థి జాన్సన్ నాయక్, ఎమ్మెల్సీ విఠల్, సీనియర్ నాయకుడు రవీందర్‌రావు
- భారీ జన సమీకరణకు సన్నాహాలు

**ఎన్నికల ప్రచారంలో** భాగంగా ఆదివారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గానికి ప్రగతి ప్రదాత, సీఎం కేసీఆర్ రానున్న నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే హెలిప్యాడ్ సిద్ధం చేయగా, సభా వేదికను శరవేగంగా నిర్మిస్తు న్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ముఖ్యమంత్రి చేరుకోనుండగా, భారీగా జనాన్ని సమీకరించి సభను విజయవంతం చేసే పనిలో నిమగ్నమయ్యారు. శనివారం బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్, ఎమ్మెల్సీ దండె విఠల్, సీనియర్ నాయకుడు రవీందర్‌రావు ఏర్పాట్లను పరిశీలించారు. *- నిర్మల్, నవంబర్ 25(నమస్తే తెలంగాణ)*

..2లో

# 3 గంటల కరెంటొద్దు.. 10 హెచ్‌పీ మోటర్లొద్దు..

.. మధ్యపేజీలో





## కర్షకులపై కక్ష గట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

- మళ్లీ గోస పడడానికి సిద్ధంగా లేమని రైతుల మండిపాటు
- హస్తం గుర్తుకు అవకాశమిస్తే షాక్ తగలడం ఖాయమని వెల్లడి

**'ఎద్దు, ఎవుసం తెల్వనోడు** మాట్లాడితే గిట్లనే ఉంటది. తలుండదు, తోకుండదు.. అరికి ఎన్ని నీళ్లు అవసరమో తెలుసా.. వాణిజ్య తోటలకు, కూరగాయలు పండించడానికి ఎన్ని నీళ్లు కావాలో చెప్పగలరా.. అందరూ అగ్రనేతలే కదా.. ఇందులో ఎవుసం జేసినోడు ఒక్కడంటే ఒక్కడు లేరు. వాళ్లు వీళ్లు చెబితే మైకుల ముందు మొత్తుకోవడం తప్ప.. లెక్కలతో సహా చెప్పగలరా.. గదే కేసీఆర్ అయితే.. ముందు చూపుతో అంచనా ఏసి రైతన్నకు మేలు జేసే ఆలోచన జేస్తడు. ఆయన ఆలోచన నుంచి పుట్టిందే 24 గంటల నిరంతర ఉచిత కరెంటు. దిగ్విజయంగా అమలు చేయడంతో రైతు రాజయ్యాడు. గిప్పుడేమో కాంగ్రెసోళ్లు సాగుకు మూడు గంటల కరెంటు సాలని, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకొని నీరందించాలని చెబుతున్నరు. ఎవడైనా ఆలోచన ఉన్నోడు గీ మాటంటడా.. అందుకే కాంగ్రెసోళ్లు అవకాశం కోసం చూస్తున్నరు. వాళ్లు అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదు.. మళ్లీ బీఆర్ఎస్సే హ్యాట్రిక్ సాధిస్తది.' అని రైతులు ముక్తకంఠంతో నినదిస్తున్నరు. గాలి మాటలకు ఆగం కామని, ఆలోచించి ఓటు సద్వినియోగం చేసుకుంటామని తెలుపుతున్నారు. *- ఆదిలాబాద్, నవంబర్ 25(నమస్తే తెలంగాణ)*

## మూడు గంటల కరెంట్ సరిపోదు



ఇంద్రవెల్లి, నవంబర్ 25 : మూడు గంటల కరెంట్ అంటే మళ్లీ కష్టాలు కొని తెచ్చుకున్నట్లే. అది ఏడికి సరిపోతది. అప్పట్లో కూడా కాంగ్రెసోళ్లు అన్నీ గిట్లనే చేసిన్రు. రైతులను అరిగోస పెట్టుకున్నరు. వీళ్లకు ఎవుసం ఎట్ల చేస్తరో కూడా తెల్వదనుకుంట. మూడు గంటల కరంటు చాలని పిచ్చిపిచ్చి మాట్లాడుతున్నరు. అస్సలు వీళ్లను తెలంగాణల ఎవ్వలూ పట్టించుకుంటలేరు. ఇగ కాంగ్రెసోళ్లు గెలిచేది లేదు.. సచ్చేది లేదు. గిట్ల రైతులను ఆగం చేద్దామని చూస్తే గట్లనే అయితది. రైతులు ఇప్పుడిప్పుడే కొద్ది కుదురయితున్నరు. 24 గంటల కరంటు ఉండవట్టి కటుకేస్తే నీళ్లస్తున్నయ్. గింత మంచి సర్కారును వదిలిపెట్టి, గీ కాంగ్రెసోళ్లను ఎందుకు నమ్ముతం. మళ్లా కేసీఆర్‌నే సీఎం చేసుకుంటం. ఆయనైతనే రైతులకు న్యాయం జేస్తడు. కాంగ్రెసోళ్లను నమ్మితే ఢిల్లీకి పోయి రావాలంటరు. వీళ్లు ఢిల్లీకి, ఈడికి తిరగడానికే సరిపోతది. కాంగ్రెసోళ్లను నమ్మేది లేదు. దగ్గరికి రానిచ్చేది లేదు.

**-చౌహాన్ దేవానంద్,**
**రైతుల, హర్కాపూర్‌తండా**

# ధరణి ఎత్తేస్తే విధ్వంసమే..

.. మధ్యపేజీలో

## పాత పద్ధతొస్తే పల్లెల్లో నిత్యం భూ తగాదాలే..

- కాంగ్రెసోళ్ల భూమాత పోర్టల్ సంపాదించుకోవడానికేనా..
- సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణే బాగుందంటున్న రైతులు

**కాంగ్రెసోళ్లు ధరణి పోర్టల్** స్థానంలో భూమాతను తీసుకొస్తమంటున్నరు. అదే జరిగితే.. వ్యవసాయం, రైతన్న బతుకులు ధ్వంసమవుతాయి. డిజిటల్ వ్యవస్థ రద్దవుతుంది కాబట్టి సర్కారు వద్ద భూములు, రైతులు, పంట విస్తీర్ణం, దిగుబడి వంటి వివరాలు ఉండవు. ఫలితంగా ఎన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనే లెక్క తేలదు. చివరకు పంటను అమ్ముకోవాలంటే దళారుల చుట్టూ తిరగాల్సి వస్తది. అష్టకష్టాలు పడి పండించిన పంటలను మద్దతు ధరకు కాకుండా దళారులు ఎంతిస్తే అంత తీసుకోవాల్సి వస్తది. ఏ సమాచారం లేదన్న సాకుతో రైతుబంధు, రైతుబీమా అన్ని నిలిచిపోయే చాన్స్ ఉంది. ఇంకా, ఎరువులు, విత్తనాలు కూడా సకాలంలో సరఫరా కాకపోవడంతో అన్నదాతలు అవస్థలు పడాల్సి వస్తుంది. మళ్లీ క్యూలైన్లు, జాగారాలు, టిఫిన్లు పట్టుకెళ్లి దుకాణాల వద్దనే పాత పద్ధతిలో ఉండాల్సిన దుస్థితి నెలకొనే పరిస్థితి ఉంది. గెట్టు పంచాయితీలు, భూ తగాదాలు అని ఠాణాలు, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తది. *- ఆదిలాబాద్, నవంబర్ 25(నమస్తే తెలంగాణ)*

## ధరణి తీసేస్తే రైతులు ఆగమే..



ఇచ్చోడ, నవంబర్ 25: కాంగ్రెస్ ధరణిని తీసేసి దళారుల రాజ్యం తెస్తమని అంటున్నది. మళ్లీ రైతులను దోపిడీ చేయాలని చూస్తున్నట్లు కనిపిస్తున్నది. ధరణిని తీసేస్తే రైతులు ఆగమైతరు. ఇది వచ్చాకే మా భూములు ఇతరుల పేర బదలాయింపు చేయకుండా భద్రత వచ్చింది. గతంలో పటేల్, పట్వారీ వ్యవస్థతో కూడిన రెవెన్యూ విధానం వల్ల రైతులు అనేక కష్టాలు పడ్డరు. వారికి తెలియకుండానే రికార్డుల్లో పేరు మార్పిడి చేసేవారు. దీంతో రైతు తన పేర మార్పు చేసుకోవడానికి పటేల్, పట్వారీ, తహసీల్ కార్యాలయాల చుట్టూ కాళ్ల చెప్పులు అరిగేలా తిరిగినా పనయ్యేది కాదు. రెవెన్యూ వ్యవస్థ ఉన్న సమయంలో బలం ఉన్నోనిదే రాజ్యం. రైతు తన చేతకాక పొలాన్ని కౌలుకు వేస్తాడు. అప్పుడు రికార్డులో కౌలుదారు పేరు ఎట్లా నమోదు చేస్తవు. అలా చేస్తే భూమిపై అసలు రైతు హక్కు కోల్పోయే ప్రమాదం ఉంది. కాంగ్రెస్ నాయకులు సోయి తప్పి మాట్లాడుతున్నరు.

**- సలాంరావ్ పటేల్, రైతు, దుబార్‌పేట్**

# 'రైతుబంధు'కు లైన్ క్లియర్

## అనుమతిచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం

- మంగళ వారం నుంచి రైతుల ఖాతాల్లో జమ
- కాంగ్రెస్ కుట్రలు పటాపంచలు
- బీఆర్ఎస్ పార్టీకి జై కొడుతున్న రైతన్నలు
- 11 విడుతల్లో అందిన సాయం రూ.8,349 కోట్లు
- ఆరు లక్షల పైచిలుకు మందికి చేకూరనున్న లబ్ధి

పదకొండు విడుతల్లో రైతుబంధు సాయం..

| | వానకాలం(రూ.కోట్లు) | యాసంగి(రూ.కోట్లు) |
|---|---|---|
| మంచిర్యాల | 920 | 709.65 |
| నిర్మల్ | 1,226.16 | 954.14 |
| ఆసిఫాబాద్ | 983.76 | 804.48 |
| ఆదిలాబాద్ | 1,466.22 | 1,284.62 |
| మొత్తం | 4,596.14 | 3,752.89 |




**రైతుబంధును ఆపాలని** కాంగ్రెస్ పార్టీ చేసిన కుట్రలు పటాపంచలయ్యాయి. పెట్టుబడి సాయాన్ని యథాతథంగా అమలు చేయడానికి ఎన్నికల కమిషన్ అనుమతి ఇచ్చింది. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఈనెల 29, 30 తేదీల్లో పంపిణీ చేయద్దని ఆంక్షలు విధించింది. ఆదివారం, సోమవారం ప్రభుత్వ సెలవులు ఉన్నందున మంగళవారం నుంచి డబ్బులు రైతుల ఖాతాల్లో పడనున్నాయి. తొలిరోజు ఎకరం లోపు భూమి ఉన్న రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం పడనుంది. ఎన్నికల సంఘంతో కొట్లాడి పెట్టుబడి సాయం అందేలా చూసిన బీఆర్ఎస్‌కు జై కొడుతున్నారు. ఇప్పటి వరకు 11 విడుతలుగా 6.23 లక్షల మంది రైతులకు రూ.8.349.03 కోట్ల రైతుబంధు సాయం అందింది. ఈ దఫా రానున్న 12వ విడుతలో ఉమ్మడి జిల్లాలో 6 లక్షల పైచిలుకు మందికి లబ్ధి చేకూరనుంది. *- మంచిర్యాల, నవంబర్ 25(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*